

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

అన్నమయ్య

పేజీలు 8

ఆదివారం | 31 ఆగష్టు 2025


# దటీజ్ రాజు



- ◆ పార్టీ కోసం ఎందాక అయినా ◆ ఇది నిత్యం కార్యకర్తల కోసమే,,
- ◆ రాజంపేటలో పాగా వేసేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు,,
- ◆ ముఖ్యమంత్రి పర్యటనతో మారనున్న రాజంపేట ముఖచిత్రం,,,
- ◆ ఇన్చార్జ్ అయిన వెంటనే ముఖ్యమంత్రి పర్యటన,,
- ◆ ముఖ్యమంత్రి దృష్టిలో రాజంపేట భవిష్యత్తు,,

2లో

దటీజ్ రాజు అంటున్నారు రాజంపేట ప్రజలు. ఎందుకంటే ఇన్నాళ్లు రాజంపేట పార్లమెంట్ టిడిపి ఇన్చార్జిగా ఉన్న ఆ నాయకుడు , ఇటీవల ఒంటిమిట్ట విజయం తో అధిష్టానం రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా నియమించడంతో ఎంతోకాలంగా అనఫిషియల్ ని టిడిపి అసెంబ్లీ నియోజకవర్గ రాజుగా ఉన్న ఆయన ఇప్పుడు అఫీషియల్ రాజుగా మారడంతో దటీజ్ రాజు అంటూ పలువురు కొనియాడుతున్నారు.





# వానలు ఫుల్.. చెరువులలో నీరు నిల్

## చిరుజల్లులతో ఊరట... కానీ నీటికి కటకట

2లో

# రాజ్యాంగేతర శక్తిగా "అన్నమాచార్య"

- ▲ పాలకుల పేరిట అధికారుల అండదండలు
- ▲ పన్ను నోటీసులిచ్చి చేతులు కట్టుకున్న పంచాయతీ అధికారులు
- ▲ రోడ్డు తొలగింపు నోటీసులిచ్చి నాలుక కర్చుకున్న తహసీల్దారు
- ▲ టీఎన్ఎస్ఎఫ్ ఫిర్యాదుకు మద్దతు పలికిన లాయర్లపై కేసు కట్టించిన సబ్ కలెక్టరు
- ▲ కబ్జాల తొలగింపుపై ప్రభుత్వానికే తప్పుడు రిపోర్టు ఇచ్చిన కలెక్టర్

**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:** దేశమంతా ఒకే చట్టాలు ఉండాలనే ఉద్దేశంతో జమ్మూకాశ్మీరుకు రాజ్యాంగం కల్పించిన ప్రత్యేక ప్రతిపత్తిని సైతం రద్దు చేసిన ఘనత భారత ప్రభుత్వానిది. కానీ అన్నమాచార్య ఎడ్యుకేషనల్ ట్రస్టు బ్యూరోక్రసీ(అధికార యంత్రాంగం)లో ఒక వర్గం అండదండలతో ఒక రాజ్యాంగేతర శక్తిగా తనకుతాను ప్రత్యేక ప్రతిపత్తిని ఎంజాయ్ చేస్తోంది. పాతికేళ్లుగా అదేమని అడిగేవాళ్లే లేరు. ఏడాది నుంచి కొందరు జర్నలిస్టులు, న్యాయవాదులు, విద్యార్థి సంఘాల నాయకులు, ఒకరో ఇద్దరో రాజకీయ నాయకులు ప్రశ్నించడం మొదలెట్టారు. ఈ నేపథ్యంలో అవినీతి అక్రమాలపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నప్పటికీ అధికారులు మసిపూసి

మిగతా 2లో



## వాన ఫుల్... చెరువులలో నీరు నిల్



**వీరబల్లి, మేజర్ న్యూస్:** వీరబల్లి మండలంలో వర్షాల కాలం వచ్చేసింది. పల్లెల్లో కురుస్తున్న చినుకులు కొంత ఊరటనిస్తుండగా, రైతుల ముఖాల్లో మాత్రం అసంతృప్తి స్పష్టంగా కనిపిస్తోంది. ఎందుకంటే... వర్షం పడుతోంది గానీ చెరువులు నిండట్లేదు. వీరబల్లి మండలంలోని గ్రామం లోని ప్రధాన చెరువు లో ఈ దుస్థితి ప్రతిబింబిస్తోంది. గ్రామ శివారు లోని ఈ చెరువు ఇప్పటికీ పూర్తిగా నిండక, కొద్దిపాటి నీటి కే పరిమితమై ఉంది. కొన్నిచోట్ల పిచ్చిమొక్కలు పెరిగి పోయి, చెరువ లేక పొలమన్నట్లు కనిపిస్తోంది. ఎండాకాలంలోనూ బలంగా కురిసిన వర్షాలు ఇప్పుడొచ్చి చిరుజల్లులుగా పరివర్తించాయి. ఇవి మట్టిని తడిపినంత పనిచేస్తున్నా, చెరువులను నింపే శక్తి లేదనిపిస్తోంది. వర్షాలు పడుతున్నాయన్న పేరు నెరవేర్చినా, వాగులు, కాలువలు పొంగిపొర్లే వర్షాలు మాత్రం ఇప్పటికీ కనబడటం లేదు. ఈ పరిస్థితి రైతులకు తీవ్ర ఆందోళనను కలిగిస్తోంది. "వర్షం వస్తోంది... కానీ ఆ నీళ్లు వృధాగా పోతున్నాయి. వాటిని చెరువులవైపు మళ్లిస్తే మాకు ఎంతో ఉపశమనం కలుగుతుంది" అంటున్నారు రైతులు. చాలాచోట్ల చిన్న చెరువులు కూడా నీటి కోసం కళ్లారిపోతున్నాయి. అయితే ప్రభు త్వం మాత్రం రైతులకు అండగా ఉన్నామని చెప్పుకుంటూనే, చెరువుల కు నీళ్లు చేరేలా చర్యలు చేపట్టడంలో విఫలమవుతోంది. దాంతో రైతుల ఆశలు కూడా వాడిపోతున్నాయి. ఇప్పుడు వారికి ధైర్యం చెప్పేది ఒక్క వాన దేవుడే. గట్టి వానలతో చెరువులు నిండాలని, పంటలకు ప్రాణం పోసే పరిస్థితి రావాలని రైతులు ఆ దేవుడిని కోరుకుంటున్నారు. విస్తారంగా వర్షాలు పడితేనే పల్లె ప్రజలకు ఉపశమనం. అప్పుడే పంటలు పండిపోతాయి. అప్పుడే తిండి పంచే చెరువులు తిరిగి పండుగలా కనిపిస్తాయి. అందుకే ఇప్పుడు ప్రజల ఆశ ఒక్కటే –ఒక మంచి వర్షం, ఒక్క మంచి భరోసా!

## దొంగల బీభత్సం...తాళం వేసిన ఇళ్లలో చోరీ

**రాజంపేట క్రైమ్, మేజర్ న్యూస్:** రాజంపేట పట్టణంలోని మన్నూరు శివాలయం వీధిలో శు క్రవారం రాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. బాధితుల వివరాల మేరకు రాజంపేట పట్టణం శివాలయం వీధికి చెందిన లక్ష్మీదేవి వినాయక చవితి పండుగ రోజున తన తమ్ముడి దగ్గరికి నందలూరుకి కుటుంబ సభ్యులతో వెళ్లారు. ఇది గమనించిన దొంగలు ఇంట్లోకి ప్రవేశించి బీరువా పగలకొట్టి రెండు చైన్లు, రెండు గాజులు మొత్తం 3 తూలాల బంగారు, 50,000 వేల నగదు ఎత్తుకెళ్లారు.అదే వీధిలో ఇంకో ఇంట్లో దొంగతనం జరిగినట్లు సమాచారం. బాధితులు దొంగతనం జరిగిన విషయం పై రూరల్ సీఐ ప్రసాద్ బాబు కు కంప్లైంట్ చేయడానికి వెళ్ళగా సీఐ బంగారు ఆభరణాలకు సంబంధించి బిల్లు తీసుకొని వస్తే కంప్లైంట్ తీసుకుంటామని సిఐ తెలిపారని బాధితులు వాపోయారు.

# రాజ్యాంగేతర శక్తిగా "అన్నమాచార్య"

(మొదటి పేజీ తరువాయి)మారేడుకాయ చేస్తున్నారు. భూమి పత్రాలు తప్పుడివైనా, భవన నిర్మాణ అనుమతులు లేకున్నా, పంచాయతీ పన్ను కట్టకున్నా, 35% ఉచిత విద్య అందించకున్నా, ముక్కు పిండి ఫీజులు వసూలు చేస్తున్నా, విద్యార్థులు అనుమానాస్పదంగా మృతి చెందుతున్నా పట్టించుకోనేలేదు.

### పాతికేళ్లుగా పన్ను కట్టలేదు

ఆర్.ఎస్.ఆర్.లో తాళ్లపాక చెరువుగా చూపిస్తున్న పలు సర్వే నెంబర్లు ఇప్పుడు అన్నమాచార్య ట్రస్టు ఆస్తులుగా చూపిస్తున్నాయి. వాటిలో కట్టిన భవనాలకు అనుమతులు లేవు. అంత యూనివర్సిటీలో ఒక్క భవనానికి కూడా అనుమతులు లేవు. కొట్టేసే కెపాసిటీ లేని పంచాయతీ అధికారులు పన్ను అయినా కట్టమని భంగపడి మొత్తం భవనాల్లో కేవలం మూడు భవనాలకు మాత్రం పన్ను విధించారు. వాటికి సంబంధించిన పన్ను కూడా కట్టడం లేదు. పాతికేళ్లుగా బకాయిలు లక్షల్లో పేరుకుపోయాయి. వీటికి సంబంధించి నోటీసులు కూడా పంపారు. కానీ తదుపరి చర్యలు తీసుకోలేదు. జిల్లా పంచాయతీ అధికారి వచ్చి పన్ను కట్టమని అడిగితే కూడా పదో పరకో ఇచ్చి సరిపెట్టినట్లు సమాచారం. గట్టిగా అడిగితే కడపలోవాళ్లు అడగలేదే, తిరుపతిలో వాళ్లు అడగలేదే మీరెందుకు అడుగుతున్నారు? అని నిర్వాహకులు ప్రశ్నిస్తున్నట్లు తెలిసింది.(ఇదే నిజమైతే అక్కడున్న వీళ్ల కాలేజీలకు కూడా పన్నులు కట్టడం లేదనే అనుకోవాలి.)

### స్మశానానికి కాలిబాట సరిపోదా?

తాళ్లపాక చెరువులో ఉన్న అన్నమాచార్య యూనివర్సిటీకి జాతీయ రహదారి నుంచి ఉన్న ఫోర్ లేన్ సిమెంట్ రోడ్డు చెరువులోనే వేశారని నిర్ధారించిన తహసీల్దారు దాని తొలగింపునకు ఆదేశాలు కూడా ఇచ్చేశారు. యూనివర్సిటీ యాజమాన్యం హైకోర్టుకెళ్లినప్పటికీ కేసు వాపసు తీసుకొంది. అయినప్పటికీ తహసీల్దారు ఆ రోడ్డు తొలగించలేదు. బోయినపల్లి వాళ్లు స్మశానానికి వెళ్లడానికి ఉపయోగపడుతుందని కలెక్టరుతో కలిసి కతలు చెబుతున్నారు. వాళ్ల స్మశానమే మానవతా దృక్పథంతో చెరువులో అనధికారికంగా కేటాయించినది. అలాంటి దానికి వెళ్లడానికి సర్వాంగ సుందరమైన ఫోర్ లేన్ సిమెంట్ రోడ్డు అవసరమా, కాలిబాట సరిపోదా? అదికూడా పోనీలే కనీసం ఆ రోడ్డు ఆర్చికి "బోయినపల్లి స్మశానం" అని పేరైనా మార్చారా? అయినా ఒక తహసీల్దారుకు, ఒక కలెక్టరుకు ఏ అవసరం కోసం కూడా చెరువులో నిర్మాణాలు చేపట్టకూడదని తెలియదా?

### జాతీయ రహదారి మునక

అన్నమాచార్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ నిర్వాహకులు తాళ్లపాక చెరువును కబ్జా చేసి కాలేజీలు కట్టారని, ఇప్పటికీ చెరువు కబ్జా చేస్తూనే ఉన్నారని అక్కడికెళ్లి చూసిన ఎవరికైనా తెలిసిపోతుంది. ట్రస్టు పేరిట ఉన్న భూమి రికార్డులు, పాతరెవెన్యూ రికార్డులు పరిశీలించినా అర్థమైపోతుంది. ఈ కబ్జాలు కొత్తగా కాంపౌండ్ దాటాయి. హాస్టళ్ల పేరిట నాలుగైదు అంతస్తుల భవనాలు కట్టేశారు. చెరువులోకి నీళ్లు వచ్చే తూములు కూడా పూడ్చేశారు. ఇప్పటికే వర్షమొస్తే ఎగువన ఉన్న బోయినపల్లె నీళ్లు చెరువులోకి పోయే మార్గం లేదు. ఫలితంగా హైదరాబాద్ – చెన్నై జాతీయ రహదారి మునిగిపోతోంది. ఈ కబ్జాల పర్యవసానం ఎంత దారుణంగా ఉంటుందో కుండపోత వర్షం కుమ్మరిదేసినప్పుడు అందరికీ అర్థమవుతుంది.

### ప్రభుత్వాన్ని కొన్నది నిజమైతే.. పట్టించుకోకుంటే పోలా?

అవినీతి అధికారుల అండదండలతో ఇష్టారాజ్యంగా అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న ఆ ట్రస్టు, యూనివర్సిటీ నిర్వాహకులు పైకి మాత్రం పాలకులను కొనేశామని చెప్పుకొంటున్నారు. అదే నిజమైతే...
–పన్ను బకాయిలు చెల్లించాలని పంచాయతీ సెక్రటరీ నోటీసులు పంపగలరా? ఎంపీడీఓ, జిల్లా పంచాయతీ అధికారి వెళ్లి పన్ను కట్టాలని నిలదీయగలరా?
– రాజంపేట తహసీల్దారు చెరువులో రోడ్డు తొలగింపు ఆదేశాలు ఇవ్వడం దేనికి?, వాళ్ల ప్రహరీ తొలగించడం దేనికి? పట్టించుకోకుం డా వదిలెయ్యొచ్చు కదా?
–అధికార పార్టీ విద్యార్థి విభాగమైన టీఎన్ఎస్ఎఫ్ వాళ్లు అన్నమాచార్య యూనివర్సిటీ నిర్వాహకుల కబ్జాలపై కలెక్టరుకు ఎందుకు ఫిర్యాదు చేస్తారు? వాళ్లకు మద్దతుగా మాట్లాడ్డానికి వెళ్లిన లాయర్లపై అప్పటి సబ్ కలెక్టర్ నదియా తప్పుడు కేసు పెట్టించాల్సిన అవసరం ఏంటి? ఫిర్యాదును పక్కన పడేస్తే పోయేది కదా?
–వాళ్ల కబ్జాల గురించి ప్రభుత్వం ద్వారా కలెక్టరుకు ఫిర్యాదు ఎందుకు వస్తుంది?. ఒకవేళ వచ్చినా ప్రభుత్వానికి తప్పుడు రిపోర్ట్ పంపాల్సిన అగత్యం కలెక్టరుకు ఎందుకు వచ్చింది? తప్పుడు ఆరోపణలు అని చెప్పి రాయొచ్చు, పట్టించుకోకుండా ఉండొచ్చు. కానీ కబ్జాలన్నీ గుర్తించామని, తొలగించామని, ప్రజోపయోగ పనులకు ఉపయోగిస్తున్నామని ఎందుకు రాయాలి.

ప్రభుత్వం అంటే బ్యూరోక్రసీ అనే భ్రమలో ఉన్నారా, అందరినీ భ్రమలో పెట్టాలని చూస్తున్నారా? వీరి వైఖరి పాలకులకు, భారత రాజ్యాంగానికి ఎంత అపకీర్తి తెచ్చిపెడుతుందో ప్రభుత్వం గుర్తెరగాలి. బాధ్యులపై కఠినచర్యలు తీసుకోవడం ద్వారా బ్యూరోక్రసీలో ప్రభుత్వానికి మచ్చ తెచ్చే పనులు చేస్తున్న వారికి తగిన హెచ్చరికలు పంపాలి.

## వినాయక స్వామి విగ్రహం దగ్గర అన్నదాన కార్యక్రమం

**సుండుపల్లి మేజర్ న్యూస్:** సుండుపల్లి మండల బాగంపల్లి పంచాయతీ కుంట్ల మందర నందు వెలిసిన వరసిద్ధి వినాయక స్వామి విగ్రహం వద్ద ధనంజి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి కుంట్ల ముందర ప్రజలు కాకుండా చుట్టుపక్కల ఉన్న వినాయక స్వామి భక్తులు పాల్గొని అన్నప్రసాద వితరణను స్వీకరించారు. ఈ సందర్భంగా కుట్ల ముందర వినాయక స్వామి ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఏటా వినాయక స్వామి విగ్రహం దగ్గర అన్న ప్రసాదం వితరణ జరుగుతుందని ఈ అన్నదాన కార్యక్రమానికి ప్రజలు పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించి వరసిద్ధి వినాయక స్వామి ఆశీస్సులను పొందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# దటీజ్ రాజు..

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:ఇటీవల కాలంలో వరుసగా రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చుకుంటున్న నియోజకవర్గంలో ఏది అంటే రాజంపేట అని కచ్చితంగా చెప్పవచ్చు. ఎందుకు అనేక కారణాలు ఉన్న ముఖ్యంగా ఇటీవల ఒంటిమిట్ట విజయం, రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జిగా చమర్తి జగన్మోహన్ రాజు నియామకం, తర్వాత ఆయనకు నియోజకవర్గ వ్యాప్తంగా నాయకులు కార్యకర్తలు ప్రజలు ఘన స్వాగతం పలకడం, వీటన్నిటికీ తోడు రాజంపేటకు రాజు ఇన్చార్జి గా రావడంతో వెంటనే ముఖ్యమంత్రి పర్యటన ఉండడం చూస్తుంటే అధిష్టానం వద్ద రాజు కు విలువ ఏంటో అర్థం అవుతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వీటన్నిటికంటే రాజంపేట నియోజకవర్గం వ్యాప్తంగా జగన్మోహన్ రాజు టిడిపి ఇన్చార్జిగా నియమించడం పట్ల అటు నాయకులు కార్యకర్తలతో పాటు సామాన్య ప్రజలు హర్షం వ్యక్తం చేయడం అభినందించదగ్గ విషయం.

### నో కరప్షన్ నో కాంట్రవర్సీ

నో కరప్షన్ నో కాంట్రవర్సీ ఇదే నినాదంతో రాజంపేట ఇన్చార్ చమర్తి ముందుకు వెళ్తున్నారు. ప్రభుత్వం నుండి వచ్చే పనులను కూడా సామాన్య కార్యకర్తలకు అప్పచెప్తూ మండల స్థాయి నాయకులను గ్రామస్థాయి నాయకులను ప్రతి పథకంలోను భాగస్వామ్యం చేస్తూ ముందుకు వెళ్తున్నారు. ఇప్పటివరకు ఆయన ఆధ్వర్యంలో ప్రభుత్వం నుంచి వచ్చిన అన్ని పథకాలను కార్యకర్తలకు అప్పజెప్పిన ఘనత ఆయనకే దక్కుతుంది. ఒకవైపు పార్టీ కార్యక్రమాలు, మరోవైపు ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా చేపడుతూ, అధికారులను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తున్నారు.

### ముఖ్యమంత్రి పర్యటన చాలెంజ్

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాజంపేట పర్యటనను చమర్తి ఛాలెంజ్‌గా తీసుకున్నారు. ఎంతలా అంటే 24 గంటలు ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తూ, అధికారులకు సూచనలిస్తూ, కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు టిడిపి నాయకులను కార్యకర్తలను సమాయత్తము చేస్తూ, చంద్రబాబు పర్యటన మొదలైనప్పటినుండి పూర్తయ్యే వరకు తమ అధినేత ప్రాంతంలో పర్యటిస్తున్న సందర్భంగా చేపట్టబోయే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా దగ్గరుండి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.

### దూకుడుగా చమర్తి

ఎప్పుడు వచ్చామని కాదన్నయ్య, బుల్లెట్ దిగిందా లేదా అనే డైలాగ్ మాదిరి రాజంపేట టిడిపి ఇంచార్జ్ చమర్తి వ్యవహరిస్తున్నారు. మొన్నటి వరకు నియోజకవర్గంలో ఉన్న అధికారులు తీరు, గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకలను క్షుణ్ణంగా తెలుసుకుని, నేడు రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టిన మొదటి రోజు నుండే అధికారులకు, అవినీతిపరులకు వారికి తెలియకుండానే వారి తోక కట్ చేస్తున్నారు. అది ఎంతలా అనేది కొద్ది రోజుల తర్వాత తెలిసే అవకాశం ఉన్నా, ఆ సమయంలోపల రాజంపేట నియోజకవర్గంలో అనేక మార్పులు జరగనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇదే దూకుడు కొనసాగిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో రాజంపేట అభివృద్ధిపై స్పష్టమైన హామీ లభిస్తే మాత్రం దటీజ్ రాజుతోపాటు,రాజే మా రాజంపేట రారాజు అనేలా పరిస్థితి తయారైన ఆశ్చర్యపోయే పరిస్థితి ఉండదు. మొత్తానికి రాజు అంటే రాజంపేట అనేలా ముఖ్య మంత్రి పర్యటన తర్వాత పరిస్థితి మారే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

WANTED STAFF
Wanted Ex.Servicemen
at Mudivedu toll Plaza,
Mudivedu,KuraBalakota
mandal,Annamayya
Dist - 517350
contact Y.MEENAKSHI
cell : 9491449827



## వినాయక స్వామి పూజలో పాల్గొన్న ఉపసర్పంచ్ తోట శివసాయి



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు మండలం స్థానిక ఇమామ్ సాహెబ్ వీధిలో బైసాని సూర్యనారాయణ ఆహ్వానం మేరకు వినాయక స్వామి పూజలో పాల్గొన్న కోడూరు ఉపసర్పంచ్ తోట శివ సాయి మరియు పిల్లల రాముల వారి గుడి పక్కన వినాయకుని పూజలో పాల్గొన్న ఉప సర్పంచ్ తోట శివ సాయి, వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నందా బాల ,ఎంపీటీసీ అబ్దుల్ రౌఫ్, నార్జాల కొండయ్య మరియు కమిటీ సభ్యులు మొదలగువారు పాల్గొన్నారు.

## రెండు లక్షల ఒక వెయ్యి లడ్డూ వేలం దక్కించుకున్న జవ్వాజి విజయ్ సాయి



**రాజంపేట రూరల్ మేజర్ న్యూస్:** రాజంపేట టౌన్‌సాయి నగర్ ఏరియాలోని ఏర్పాటుచేసిన వినాయక స్వామి లడ్డును జవ్వాజి విజయసాయి రెండు లక్షల ఒక వెయ్యి వేలంపాట పాడి లడ్డూను దక్కించుకున్నారు. గత బుధవారం నుండి జరుగుతున్న వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారి లడ్డును వేలంపాట నిర్వహించగా ఈ వేలంపాటలో భక్తులు, ఎప్పుడు లేని విధంగా ఈసారి వేలం పాట ప్రజలు పోటాపోటీగా పాల్గొని ఒకరిపై ఒకరు వేలంపాటి పెంచుకుంటూ సాగుతుండగా జవాజి లక్ష్మీదేవి కుమారుడు జవ్వాజి విజయ్ సాయి వేలంపాటలో స్వామివారి లడ్డుని 201000 వేలకు హెచ్చుగా పాడి లడ్డూను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ జవ్వాజి విజయ్ సాయి, కుటుంబ సభ్యులను శాలువా పూల మాలలతో సత్కరించి వినాయక విగ్రహం నుండి ఆయన ఇంటి వరకు బ్యాండ్ మేళాలతో సాగనంపారు. ప్రతి సంవత్సరం లాగా కాకుండా ఈ  సంవత్సరం అత్యధికంగా లడ్డు వేలం పోయిందని  సాయి నగర్ వినాయక ఉత్సవ కమిటీ పెద్దలు అన్నారు.



## మ్యాంగో ఫ్లెక్సీ ప్రింటింగ్ ప్రెస్‌ను ప్రారంభించిన చమర్తి



**రాజంపేట, మేజర్ న్యూస్:** శనివారం రాజంపేట నియోజకవర్గం పాత బస్టాండ్ దగ్గర ఎన్టీఆర్ సర్కిల్ నందు మ్యాంగో ప్రింటింగ్ ప్రెస్ యాజమాన్యం వెంకటేష్ , ప్రియ ఆహ్వానం మేరకు మ్యాంగో ఫ్లెక్సీ ప్రింటింగ్ ప్రెస్‌ను నూతనంగా రిబ్బన్ కట్‌చేసి రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా యజమాన్యం చమర్తికి దుశ్యాలువా కప్పి సన్మానం చెయ్యడం జరిగినది. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ రాజంపేట పట్టణంలో ప్రింటింగ్ చేసేటటువంటి ప్రతి వస్తువు క్వాలిటీగా ముద్రించి సరసమైన రేట్లకే అందించగలరని,భవిష్యత్ లో మంచి పేరు తెచ్చుకోవాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రింటింగ్ ప్రెస్ యాజమాన్యం. తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## వినాయక మండపాలను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్సీ బత్యాల



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు పట్టణంలో పలు వినాయక మండపాలని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్సీ బత్యాలపలు వినాయక మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన బత్యాల. వినాయక చవితి వేడుకలలో  రైల్వేకోడూరు పట్టణంలోని రంగనాయకులపేట, లాలాపేట ఆంజనేయస్వామి గుడి వీధి, బలిజవీధిలో సిల్వర్ బెల్స్ స్కూల్ పక్కన, అంకమ్మ నగర్లో జాంబవంతుడి దేవాలయం వద్ద మరియు గిరిజమ్మ వీధిలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల్ని సందర్శించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరవ,,శ్రీ బత్యాల చంగల్ రాయుడు. ఈ సందర్భంగా స్థానికులు బత్యాలని శాలువాలు పూలమాలతో ఘనంగా సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అలాగే వినాయక మండపాల వద్ద ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాల్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, భక్తులు ఇంకా పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సాంప్రదాయ పద్ధతులతో వినాయకుని విగ్రహం

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు స్థానిక పాత బజారులో నీ హిమాం సాహెబ్  వీధిలో వినాయకుడిని చాలా సాంప్రదాయ బద్ధంగా ఏర్పాటు చేయడం జరిగినది అని కమిటీ సభ్యులు తెలిపారు. ఏది ఏమైనప్పటికీ ప్రకృతిలో ఏ విధంగా వినాయకుడి విగ్రహం ఏర్పాటు చేస్తారో అదే విధంగా ఈ వినాయకుని ఏర్పాటు చేయడం జరిగినదని దాదాపు 8 రోజులు కష్టపడి విగ్రహాన్ని మరియు ప్రకృతిని మైమరిపించే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందని అంతేకాకుండా అన్నమయ్య జిల్లాలో ఎక్కడలేని విధంగా విగ్రహాన్ని ఏర్పాటు చేశామని హైదరాబాదు నుంచి ట్రాన్స్ ర్ట్ ద్వారా కావలసిన అన్ని పరికరాలను ఏర్పాటు చేసుకొని రైల్వేకోడూరు నియోజకవర్గంలో టాప్ గా నిలిచిన వినాయకుడిని ప్రతి ఒక్కరు అంటున్నారు. ఈ కార్యక్రమం ఇంత విజయం సాధించడానికి సహరించిన మూల పురుషులు యతీష్ చంద్ర, సూర్య, వెంకీ, జై, కృష్ణ, షాహిద్,పునీత్, మురగ,పవన్, చైతన్య,మస్తాన్, సన్నీ, బెన్నీ. బాల గణేష్ యూత్ అషోసేషన్(రైల్వే కోడూరు) ఘనంగా నిర్వహించడం జరిగినది.



# కూటమి పాలనలో కుంటుబడిన మదనపల్లె అభివృద్ధి

– వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ ఆరోపణలు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్** : మదనపల్లె అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చేసింది శూన్యమని వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ విమర్శించారు.శనివారం పట్టణంలోని 9వ వార్డులో కౌన్సిలర్,వైసిపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు పాల్ చంద్రశేఖర్,8వ వార్డులో ఇంచార్జి నవాజ్ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ – మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నిస్సార్ అహ్మదుతోపాటు ఏపీఎండిసి మాజీ చైర్ పర్సన్ షమీం అస్లాం,మునిసిఫల్ చైర్ పర్సన్ వి.మనూజా రెడ్డి,మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వీఎస్ రెడ్డిలు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయిన,పట్టణంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని,అభివృద్ధి పనులు కేవలం శంకుస్థాపనలకే పరిమితమవుతున్నాయన్నా రు. కూటమి నాయకులు చెప్పేది కొండంత చేసేది గోరంతా అని ఎద్దేవా చేశారు.అనంతరం 9వ వార్డ్ కౌన్సిలర్ పాల్ చంద్రశేఖర్ మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి పాలన అద్భుతంగా సాగిందని, ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేయడం జరిగిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి వాలంటీర్ వ్యవస్థ,సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారులకు అందజేశారని,తద్వారా ప్రజల జీవితాల్లో ఆనందం నింపారని కొనియాడారు.అదేవిధంగా మున్సిపాలిటీలో అన్ని వార్డులకు సమానంగా నిధులు కేటాయించి,మౌలిక సదుపాయాలు కల్పనకు పెద్దపీటవేయడంజరిగిందన్నారు.గతంలో నవరత్నాలను కుల,మత,రాజకీయాలకు అతీతంగా వైసీపీ ప్రభు త్వం అందజేస్తే,నేడు కూటమి ప్రభుత్వం సూపర్‌సిక్స్‌పథకాలఅమలులో కోతలు విధిస్తోందన్నారు. దాదాపు లక్ష మంది దివ్యాంగులకు పింఛన్లను తొలగించడమే ఇందుకు నిదర్శనమన్నారు.జగన్మోహన్ రెడ్డి పాలనకు కూటమి ప్రభుత్వ పాలనకు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందన్నారు.ఏడాదిలోనే ప్రజలు ఆ వ్యత్యాసాన్ని గమనించారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఈశ్వర్ నాయక్,సుగుణ ఆంజనేయులు, మాజీ వైస్ ఛైర్మన్ ఇర్ఫాన్,కో–ఆప్షన్ మెంబర్ అబ్రహాం,శారదా రెడ్డి,అనంత మునిశేఖర్,రఘునాథ్ రెడ్డి,తంబు,కమల్ ఖాన్,కొత్తపల్లి మహేష్ బాబు,కొత్తిండ్లు హబీబ్,చరణ్,క్రిస్టియన్ మైనార్టీ నాయకులు రాజేష్,మయూరి రెడ్డి,రిచర్డ్, రాజేష్, మేరీ,వినుతా భాయి తదితరులు పాల్గొన్నారు.



# బెంగళూరులో అంతర్జాతీయ సింగులారిటీ ఇండియా సమ్మిట్ - 2025




మిట్స్ యూనివర్సిటీ విద్యార్థులు,అధ్యాపకులు

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మిట్స్ (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) డీమ్డ్ యూనివర్సిటీకి చెందిన అధ్యాపకులు 120 మంది బి.టెక్,ఎం.బి.ఏ, ఎం.సి.ఏ విద్యార్థులు బెంగళూరులోని రాజాజీ నగర్ నందు గల శరతన్ గ్రాండ్ హోటల్, బ్రిగేడ్ గేట్ వేలో రెండు రోజులపాటు జరిగిన అంతర్జాతీయ సింగులారిటీ ఇండియా సమ్మిట్ –2025లో పాల్గొన్నట్లు యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ సి.యువరాజ్ అన్నారు.ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ దార్శనికులు,పరిశోధకులు,పరిశ్రమ నాయకులు,వ్యవస్థాపకులు మరియు విధాన రూపకర్తలను ఒకచోట చేర్చే ఒక ప్రధాన వేదికయిన ఈ సమ్మిట్ –2025లో మిట్స్ యూనివర్సిటీ సిబ్బంది మరియు విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్,బయోటెక్నాలజీ,స్పేస్ టెక్నాలజీ,క్వాంటం కంప్యూటింగ్,పునరుత్పాదక శక్తి స్మార్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్లలో పురోగతి ఆవిష్కరణలపై ఈ సమావేశం దృష్టి సారించింది,ఇది ప్రపంచ సాంకేతిక దృశ్యాన్ని రూపొందించడంలో భారత దేశం యొక్క పాత్రను ప్రదర్శిస్తుందన్నారు.స్థిరమైన ఆవిష్కరణ,డిజిటల్ పరివర్తన సమ్మిళిత వృద్ధిని నడిపించడానికి విద్యాసంస్థ,పరిశ్రమ మరియు ప్రభుత్వం మధ్య సహకారాన్ని పెంపొందించడం ఈ శిఖరాగ్ర సమావేశం యొక్క లక్ష్యమని ఆయన అన్నారు.ఇందులో కీలక ప్రసంగాలు,నిపుణుల ప్యానెల్ చర్చలు,పరిశోధన ప్రదర్శనలు మరియు నెట్‌వర్కింగ్ అవకాశాలు ఉన్నాయని,అభివృద్ధి చెందుతున్న ఆవిష్కరణ పర్యావరణ వ్యవస్థలో ఉద్భవిస్తున్న సాంకేతికతలు మరియు కెరీర్ అవకాశాలపై పాల్గొనేవారికి లోతైన అంతర్దృష్టులను అందిస్తుంది.మిట్స్ యూనివర్సిటీ విద్యార్థులకు ఇది ఒక మంచి అవకాశమన్నారు.ప్రతిష్టాత్మకమైన ఈ సదస్సులో మిట్స్ విద్యార్థులు మరియు అధ్యాపకులు పాల్గొనడం,యువసాంకేతిక నిపుణులను ప్రపంచ ధోరణులు,వినూత్న ఆలోచనలు మరియు భవిష్యత్తు అవకాశాలకు గురిచేయడంలో సంస్థ యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తుందని ఆయన వెల్లడించారు.

# అంగరంగ వైభవంగా వినాయకుడి నిమజ్జనోత్సవం

– ప్రత్యేక ఆకర్షణగా కళాకారుల వాయిద్యం



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** పట్టణంలోని పోకనాటి వీధి శ్రీకోదండ రామస్వామి దేవస్థానం దగ్గర ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహానికి నాలుగు రోజులు పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు.పోకనాటి వీధి వినాయక కమిటీ మరియు ధర్మకర్తలు ఆధ్వర్యంలో ఉభయదారుల సహకారంతో ప్రతిరోజూ విశేష అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.నిత్య పూజలందుకున్న గణపయ్యను శనివారం కళాకారులతోప్రత్యేకమేళతాళాలు, బళ్లారి డ్రమ్స్, భజనలు నడుమ కోలాహలంగా వినాయకుడు విగ్రహాన్ని నిమజ్జనానికి సాగనంపారు.ముందుగా ప్రత్యేక పూజలు చేసి,పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించి ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని సందడిగా నిర్వహించారు.అనంతరం భక్తి శ్రద్దలతో, కళాకారులతో మేళతాళాలతో బాణాసంచా పేలుస్తూ నిమజ్జన కార్యక్రమం కన్నుల పండుగలా నిర్వహించారు.

రూ.35300 వేలు పలికిన గణపయ్య లడ్డు : గణపతికి సమర్పించిన లడ్డూను వేలంపాట ఆసక్తికరంగా సాగింది.డి.వినోద్ కుమార్ రెడ్డి రూ. 35300 వేలతో హెచ్చుపాట పాడి దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.వినాయక చవితి వేడుకలను జయప్రదం చేసిన ప్రజలకు పోకనాటి వీధి యూత్



కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అన్నదాన కార్యక్రమ దాత గీతాల శేషు శైలందర్ నాథ్ రెడ్డి,కంచి లోకేష్ రెడ్డి,మా రెడ్డి సతీష్ రెడ్డి, కంచి కోదండ, వి.వి రెడ్డి, కంచి కళ్యాణ్ కుమార్ రెడ్డి, వంక దశరథ రామ్ రెడ్డి,రాయి నారాయణరెడ్డి, ఎర్రగుంట్ల మోహన్ రెడ్డి,గుంతూరు రామాంజి రెడ్డి, గడ్డం సందీప్ రెడ్డి, మా రెడ్డి లోహిత్ రెడ్డి, ఎర్రగుంట్ల వెంకట్రాంరెడ్డి,కంచి శ్రీకాంత్ రెడ్డి, జైపాల్ రెడ్డి, చిట్టా కార్తీక్ రెడ్డి, మా రెడ్డి అశోక్ రెడ్డి, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

## కరువు సీమను కోన సీమగా మారుస్తున్నాం

- దాసరిపల్లి జయచంద్రరెడ్డి
- హంద్రీ–నీవా కాలువల ద్వారా 53చెరువులకు నీరు



**కురబలకోట, మేజర్‌న్యూస్** : తంబళ్లపల్లె నియోజకవర్గంలో హంద్రీ–నీవా కాలువల ద్వారా రెండు విడతల్లో 53చెరువులకు నీటిని నింపుతున్నామని టిడిపి ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి అన్నారు.శనివారం కూటమి నాయకులు,అధికారులతో కలసి కురబలకోట మండలం దొమ్మన్నభావి వద్ద హంద్రీ–నీవా కాలువ నీటికి జలహారతి ఇచ్చారు.కృష్ణా జలాలను హంద్రీ–నీవా కాలువలతో కరువు మండలాలో పారించి కోనసీమగా మారుస్తున్న ఘనత సీఎం నారా చంద్రబాబు నాయుడుకే దక్కిందన్నారు.తంబళ్లపల్లె నియోజకవర్గం పాడిపంటలతో సస్యశ్యామలం అవుతుందన్నారు.ఈ కార్యక్రమం లో నియోజకవర్గం సమన్వయ కర్త మల్లికార్జున్ నాయుడు, వై జి సురేంద్ర,యూనిట్ ఇంచార్జ్ లక్ష్మన్న, రుద్ర బాలకృష్ణ, తిమ్మరాయుడు, మెజారి సదాశివ, జయరామిరెడ్డి, చామంచి రెడ్డెప్ప, దామోదర్ రెడ్డి, రామచంద్ర, రాఘవ రెడ్డి, శ్రీరాములు తో పాటు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## విశ్వం సీబీఎస్సీ పాఠశాలలో వైభవంగా గణేష్ ఉత్సవాలు

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** విశ్వం సీబీఎస్సీ పాఠశాలలో గణేష్ ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.ఇందులో భాగంగా నాలుగో రోజైన శనివారం స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. విద్యార్థులుఉపాధ్యాయులు జ్ఞానం,శ్రేయస్సు మరియు అదృష్టం కోసం గణేష్‌ను ప్రార్థించడానికి కలసి వచ్చారు.పాఠశాల ప్రాంగణంలో ఉపాధ్యాయులు విద్యార్థుల నేతృత్వంలో ప్రత్యేక పూజ జరిగింది.ఈ వేడుక భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది.అనంతరం హారతి ప్రసాదాలను అందజేశారు,దీంతో పాఠశాల ఆవరణంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. గణేష్ మూలం అతని విజయాల కథను పురోహితుడు చక్కగా వివరించారు.విద్యార్థులు తమ చేతితో తయారు చేసిన మరియు మట్టితో అలంకరించబడిన గణేష్ ప్రతిమలను తీసుకువచ్చారు.భక్తిపాటలు పాడటం మరియు సాంప్రదాయ నృత్యాలు చేయడం వంటి సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు పాల్గొన్నారు.పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.రోజ్లిన్ ప్రియా గణేష్ బోధనల ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు మరియు విద్యార్థులు జ్ఞానం,వినయం మరియు పట్టుదల అనే ఆయన విలువలను రూపొందించమని ప్రోత్సహించారు.ఈ వేడుకలు కృతజ్ఞతతో మరియు భక్తి భావనతో ముగిశాయి.మా గణేష్ పూజా ఉత్సవాల చివరి రోజు కోసం మేము ఆసక్తిగా ఎదురు చూస్తున్నాము.విశ్వం విద్యాసంస్థల యాజమాన్యం ఎం.ప్రభాకర్ రెడ్డి విద్యార్థులు తయారు చేసిన గణేష్ విగ్రహాలను చూసి హర్షం వ్యక్తం చేస్తూ పూజను ఎంతో ఘనంగా జరిపించిన ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.



# ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరా కోసం ప్రభుత్వం 2000 కోట్లు మంజూరు



**పీలేరు మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లాలోని పీలేరుతంబళ్లపల్లినియోజకవర్గాలలోని ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరా కోసం ప్రభుత్వం 2000 కోట్లు మంజూరు చేసిందని రెండు సంవత్సరాల కాలవ్యవధిలోనే ప్రతి ఇంటికి ఉచితంగా త్రాగునీరు అందిస్తామని శాసనసభ్యుడు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి తెలిపారు. కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు ఇచ్చిన హామీలలో సూపర్ సిక్స్ పథకం విజయవంతమైనందున శనివారం స్థానిక మార్కెట్ యాడ్ కమిటీ ఆవరణంలో విజయోత్సవ మహాసభ జరిగింది. ఈ సభలో ఆయన మాట్లాడుతూ నల్లారి కుటుంబానికి 100 సంవత్సరాల రాజకీయ చరిత్ర ఉందని మా తాత వెంకటసుబ్బారెడ్డి కలికిరిలో రచ్చబండ పై కూర్చుని తీర్పులు ఇచ్చే వారిని తండ్రి అమర్నాథ్ రెడ్డి 1962లో పోటీ చేసి గెలుపొందారని అన్న కిరణ్ కుమార్ రెడ్డి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నారని ప్రస్తుతం పీలేరు ఓటర్లు శాసనసభ్యునిగా అఖండమెజారిటీతోగెలుపొందించారని రాజకీయాల లో వెనుకడుగు వేసే ప్రసక్తేలేదని గతంలో 30 సంవత్సరాల అభివృద్ధిని 30 నెలలోనే చేశామని సంవత్సర పాలనలో పీలేరు నియోజకవర్గం పెన్షన్ల కింద సంవత్సరానికి 250 కోట్లు ఇవ్వడం జరిగిందని అన్నదాత సుఖీభవ పథకం కింద 80 కోట్లు మంజూరు కాగా మూడు విడతలగా విభజించి తొలి విడత రైతుల ఖాతాలలో జమ చేశారని ఉచిత గ్యాస్ కనెక్షన్ కింద 45 వేల మందికి 80 కోట్లు రూపాయలు ఖర్చు చేశామని మెరుగైన విద్యుత్ సరఫరా కోసం నూతనంగా నాలుగు సబ్ స్టేషన్లు ప్రారంభించామని , త్వరలో మార్కెట్ కమిటీ ఆవరణంలో అన్న క్యాంటీన్ భవనాన్ని ప్రారంభిస్తామని ఈనెల 15న మహిళలందరికీ రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణంకల్పించామని త్వరలో మహిళలందరికీ 18సంవత్సరాలనిండిన వారందరికీ నెలకు1500 రూపాయలుఇవ్వడంజరుగుతుందని వచ్చే నాలుగు సంవత్సరాలలోపేదలఆదాయంరెట్టింపు అవుతుందని తల్లికి వందనం పథకం కింద ఇంటిలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమంది చదువుకునే పిల్లలందరికీ 15 వేల రూపాయలు ఇచ్చామని సూపర్ సిక్స్ పథకాల అమలులో ప్రజలందరికీ కూటమి ప్రభుత్వంపై పూర్తి నమ్మకం కలిగిందని ఆయన అన్నారు. త్వరలో పీలేరు మున్సిపాలిటీ అవుతుందని జిల్లా పరిషత్ మండల పరిషత్ పంచాయతీ ఎన్నికలు రానున్నాయని ఆ ఎన్నికల సమయంలో మీ అందరి ఆశీర్వాదం నాపై నా కుటుంబం పై ఉంచాలని నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పీలేరు మండల పార్టీ అధ్యక్షుడు వారణాసి శ్రీకాంత్ రెడ్డి , ఏఎంసీ చైర్మన్ పురం రామ్మూర్తి, సింగల్ విండో అధ్యక్షుడు ఎల్లలరెడ్డప్పరెడ్డి,ఉపాధ్యక్షుడు అమానుల్లా, ప్రచార కార్యదర్శిపోలిశెట్టిసురేంద్ర,కోటపల్లి బాబురెడ్డి, మల్లెల రెడ్డి భాష షేక్ షఫీ ఉల్లా కే శ్రీనాథ్ రెడ్డి లడ్డు జాఫర్ , లడ్డు కాజా, లడ్డు జాకీర్, నల్లారి రియాజ్, పెద్ద పీర్ల మోదిన్ భాష , మల్లెల సాధన, గీతాంజలి అధిక సంఖ్యలోమహిళలు పాల్గొన్నారు.





# పిచ్చిమొక్కల రహదారులు

### మోగుతున్న ప్రమాద ఘంటికలు – అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం

**వీరబల్లి, మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం వీరబల్లి మండలంలో రహదారులు పిచ్చి మొక్కల నుండి బయటపడలేక పోతున్నాయి. వీరబల్లి నుండి రాయచోటి దారులు ఎక్కడ చూసినా పిచ్చి మొక్కలే దర్శనమిస్తున్నాయి. ఈ మొక్కల కారణంగా రహదారులు అడవిని తలపించేలా మారిపోగా, ఎదురెదురుగా వస్తున్న వాహనాలు ఒకరినొకరు గమనించలేక ఢీకొనడంతో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి.పిచ్చి మొక్కలు పెద్దగా పెరగడంతో రహదారులపై స్పష్టత లేకపోవడం, మలుపు మలుపులో కనీసం ఎదురుగా వస్తున్న వాహనం కనిపించకపోవడం. ఇప్పటికే పలువురు ప్రమా దాలకు ప్రజల ప్రాణాలు బలవుతుండగా, ప్రజలు తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రయాణిస్తున్నారు. ఇక యువత నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం మరింత ప్రమాదాలను పెంచుతోంది. లైసెన్స్ లేకుండా బైక్లు నడపడం, ఒక్కో వాహనంపై ముగ్గురు, నలుగురితో ప్రయాణించడం, హారన్ లేకుండా నడపడం, వాహనాలకు పత్రాలు సైతం లేకపోవడం ఇవన్నీ రహదారి పక్కల పెరిగిన పిచ్చి మొక్కలతో కలిసి ప్రాణాలకు ముప్పుగా మారాయి. సంబంధిత



శాఖ అధికారులు మాత్రం కళ్లు మూసుకుని ఉన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. మం డల వ్యాప్తంగా పెరిగిపోతున్న ఈ పిచ్చి మొక్కలు తొలగించక పోతేప్రమాదాలుమరింత పెరుగుతా యన్న భయంతో ప్రజలు ఆందోళనవ్యక్తం చేస్తున్నా రు. వెంటనేచర్యలుచేపట్టాలనిడిమాండ్ చేస్తున్నారు.



# ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

### ప్రజల కష్టాలన్నీ తొలగిపోవాలి – పలు వినాయక మండపాలను సందర్శించిన రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి



**రాజంపేట, మేజర్‌న్యూస్ :** శనివారం రాజంపేటనియోజకవర్గంలోరాజంపేటటౌన్ శాంతినగర్, ఈడి పాలెం వీధులలో వినాయక మండపాల కమిటీ సభ్యులు తెలుగు తమ్ముళ్ల ఆహ్వానం మేరకు పలు వినాయక మండపాలను సందర్శించి పలు గణనాథుల్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు అభిషేకాలు రాజంపేట నియో జకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు నిర్వహించారు. అనంతరం మండపాల దగ్గర చమర్తిని దుశ్శాలువ కప్పి గజమాలతో ఘనంగా సన్మానించి వారికి తీర్థ ప్రసాదాలుఅందజేయడంజరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సకల విఘ్నాలు తొలగిపోయి ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలని అలాగే ఆ కుటుంబాలకు ఆ గణనాథుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండి వారు చేపట్టే పనులు ఎటువంటి ఆటంకంకలగకుండా వారికి విజయం చేకూరాలని ఆయన తెలిపారు. అంతేకాకుండా అక్కడ ఏర్పాట్లు చేసినఅన్నదానకార్యక్రమంలోఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వినాయక మండపాల కమిటీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# రూ 51 వేలకు లడ్డూ వేలం దక్కించుకున్న ఉదయగిరి జశ్వంత్ కుమార్



**రాజంపేట రూరల్, మేజర్‌న్యూస్ :** రాజంపేట మండలం ఉటుకూరు బలిజ వీధిలో ఏర్పాటుచేసిన వినాయక స్వామి లడ్డును ఉదయగిరి జశ్వంత్ కుమార్51వేలకువేలంపాట పాడి లడ్డూను దక్కించుకున్నారు గత బుధవారం నుండి జరుగుతున్న వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారి లడ్డును వేలంపాట నిర్వహించగా ఈ వేలంపాటలో భక్తాదులు, గ్రామప్రజలుపోటాపోటీగా పాల్గొని ఒకరిపై ఒకరు వేలంపాటి పెంచుకుంటూ సాగుతుండగా కర్ణాటక చెంగల్ రాయుడు ఆయన మనవడైన ఉదయగిరి జస్వంత్‌కుమార్‌పేరిట వేలంపాటలో స్వామివారి లడ్డుని 51 వేలకు హెచ్చుగా పాడిలడ్డూను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు చెంగల్‌రాయుడును,ఆయనమనవడుజస్వంత్‌కుమార్‌శాలువా,పూల మాలలతో సత్కరించి వినాయక విగ్రహం నుండి ఆయన ఇంటి వరకు బ్యాండ్ మేళాలతో సాగనంపారు. ప్రతి సంవత్సరం లాగా కాకుండా ఈ సంవత్సరం అత్యధికంగా లడ్డు వేలం పోయిందని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# అటల్ ల్యాబ్‌ను సందర్శించిన జిల్లా సైన్స్ అధికారి



**సంబేపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నారాయణ రెడ్డి పల్లి గ్రామం యర్రగుంట్ల సమీపంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలోని అటల్ టింకరింగ్ ప్రయోగశాలను జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి శనివారం సందర్శించారు. ప్రయోగశాల పనితీరును, విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను, రికార్డులను పరిశీలించారు.నేషనల్ ఇన్నోవేషన్ మిషన్ వారు కేటాయించిన నిధుల వినియోగ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటల్ టింకరింగ్ ల్యాబ్ లో విద్యార్థులు నైపుణ్యాలు పెంపొందించుకొని 3డి ప్రింటింగ్ మిషన్ ను ఉపయోగించి మోడల్స్ రూపొందించారన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని అటల్ ల్యాబ్ లలో విద్యార్థులకు కోడింగ్ నైపుణ్యాలను పెంపొందింప చేయాలన్నారు.అటల్ క్యాలండర్ ను అనుసరించి ప్రతి వారము కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రధానోపాధ్యాయులు ప్రతి నెల అటల్ ల్యాబ్ ల పనితీరును సమీక్షించి లీప్ యాప్ లో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, సైన్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బొజ్జవారిపల్లిలో బొజ్జ గణపయ్యను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్సీ బత్యాల

**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు మండలంలో వినాయక చవితి వేడుకలలో భాగంగా శనివారం బొజ్జవారిపల్లి గ్రామంలో ఏర్పరుచుకున్న వినాయక మండపానికి గ్రామస్తుల ఆహ్వానాన్ని అనుసరించి బొజ్జ గణపయ్యను దర్శించుకుని మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు బత్యాల చంగల్ రాయులును ఘనంగా శాలువాలతో పూలమాలతో సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
ఆదివారం
31 ఆగస్టు 2025

# ప్రశాంత్ నగర్ గణేష్ మహారాజుకి విశేషమైన పూజలు

### స్వామివారిని దర్శించుకున్న నాగూర్ వలి,పఠాన్ ఖాదర్ ఖాన్



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పట్టణంలో ప్రశాంత్ నగర్ నందు ఏర్పాటు చేసిన వినాయకుడు నిత్యపూజలు అందుకుంటున్నారు.శనివారం ఆర్టీసీ 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షుడు నాగూర్ వలి (షో ఆఫ్ శీనా),రాష్ట్ర హజ్ కమిటీ సభ్యుడు పఠాన్ ఖాదర్ ఖాన్ స్వామివారిని దర్శించుకున్నారు.ముందుగా టిడిపి యువ నాయకుడు ప్రవీణ్ రాయల్ వీరికి ఘనస్వాగతం పలికి ఉత్సవ కమిటీ సాంప్రదాయాలతో సన్మానిం చారు.ఈ సందర్భంగా నాగూర్ వలి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలకు పర్వదినాలు నిదర్శనమన్నారు.వినాయక చవితి వేడుకలు మదనపల్లి పట్టణంలో ఎంతో వైభవంగా జరుపుకుంటారని,ముఖ్యంగా ప్రశాంత నగరులో ప్రతి ఏడాది ఈ ఉత్సవాలను బ్రహ్మాండంగా నిర్వహిస్తారన్నారు.ఈ ఏడాది ఏర్పాటు చేసిన బొజ్జగణపయ్య భక్తులను ఎంతగానో ఆకట్టుకుంటున్నారన్నారు.హిందూ,ముస్లింలు ఐకమత్యంగా గణేష్ ఉత్సవాలను జరుపుకొని మతసామరస్యంలో ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు.ప్రతిరోజు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహిస్తూ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేస్తున్నారని ప్రశంసించారు.

# సర్వసభ సమావేశంకు అధికారులు తప్పక హాజరు అవ్వాలి



### ఎంపీడీవో ఆర్ ప్రతాపరెడ్డి

**కలకడ, మేజర్‌న్యూస్ :** రేపు కలకడ మండలం నందలి జరుగు సర్వసభ సమావేశానికి అందరు మండల స్థాయి అధికారులకు తెలియజేయడం ఏమనగా 01.09.2025వ తేది సోమవారం మద్యాహ్నం 02.30 గంటలకు మండల ప్రజా పరిషత్, కలకడ మండలం సాదారణ సర్వసభ్య సమావేశం నిర్వహించబడును కావున సదరు సమావేశమునకు మీ మీ డిపార్ట్మెంట్ కు సంబందించిన ప్రగతి నివేదికలతో అధికారులు తప్పక హాజరు అవ్వాలని ఆదేశించడమైనది తెలియజేశారు.

# గణనాథుని నిమజ్జనం సందర్భంగా ఘర్షణ

**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు మండలం అయ్యవారిపల్లి గ్రామంలోని అరుంధతి వాడలో శుక్రవారం జరిగిన గణేష్ నిమజ్జనం ఊరేగింపులో భాగంగా ఇరు వర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుందని స్థానికుల ద్వారా తెలిసింది. ఈ ఘటనలో ఐదుగురికి తీవ్ర గాయాలు కాగా, ముగ్గురు స్వల్పంగా గాయపడ్డారు. హుటాహుటిన గాయపడిన వారిని 108 అంబులెన్స్ ద్వారా రైల్వే కోడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉండడంతో తిరుపతి హాస్పటల్‌కు తరలించారు.ఈ విషయాన్ని తెలుసుకున్న స్థానిక ఎస్ఐ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి కేసు నమోదు చేసి, ఘర్షణకు గల కారణాలు తెలియాల్సి ఉందని ఆయన తెలిపారు.ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఆయన మాట్లాడుతూ మండలంలోని పట్టణాలలో, గ్రామాలలో వినాయక నిమజ్జనం కోసం తగు జాగ్రత్తలు పాటించకుంటే ఇలాంటి ఘటనలు జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయని, అందువల్ల ప్రతి ఒక్కరూ నియమ నిబంధనలు పాటించాలని ఆయన హెచ్చరించారు.నియమాలకు విరుద్ధంగా పాటిస్తే చట్టపరమైన చర్యలు కఠినంగా తీసుకుంటామని తెలిపారు.



# ముఖ్యమంత్రి రాజంపేటకు రానున్న వేళ కొత్త జిల్లా విద్యార్థులకు బకాయిలు త్వరగా పరిష్కరించాలి

**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సెప్టెంబర్ 1న సోమవారం జిల్లా పర్యటనకు వస్తున్న సందర్భంలో భాగంగా గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాజంపేట ను జిల్లాగా చేస్తామని ఇచ్చిన హామీలను ఎప్పుడు నిరవేరుస్తారో వెంటనే తగు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఓబులవారిపల్లి మండలంలో ఎర్రగుంట కోట పంచాయతీలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ ను నిర్వహించారు. ఈ సమావేశానికి భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఎం జయరామయ్య సిపిఐ పార్టీ ఓబులవారిపల్లి మండల కార్యదర్శి చింతలపూరి నాగమ్మ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కటారి గోపాల్ హాజరయ్యారు.ఈ సందర్భంగా సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య వ్యవసాయ కార్మిక సంఘం రైల్వే కోడూరు నియోజకవర్గకార్యదర్శి ఎం జయరామయ్య మాట్లాడుతూ జిల్లాసమగ్రఅభివృద్ధికి10వేలకోట్లు కేటాయించాలని జిల్లాలో సాగునీటి త్రాగునీటి ప్రాజెక్టులు పూర్తిచెయ్యాలని జిల్లాలో మూతపడ్డ పరిశ్రమల స్థానంలో ప్రత్యామ్నాయ పరిశ్రమలు ఏర్పాటు చేయాలి. ఉద్యాన పంటల ఆధారిత పరిశ్రమలు




ఏర్పాటు చేయాలి బొప్పాయ పంటలకు గిట్టుబాటు ధర అలాగే అరటి పంటలకు గిట్టుబాటు ధర వెంటనే కల్పించి రైతులను ఆత్మహత్యల నుండి కాపాడాలనిడిమాండ్‌చేశారు.గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాజంపేటకు వచ్చినప్పుడు ఇద్దరూ రాజంపేట ను జిల్లాగా చేస్తామని ఇచ్చిన హామీను వెంటనే నిరవేర్చాలని అన్నారు. జిల్లా విడిపోయి మూడు సంవత్సరాల దాటిన అన్నమయ్య జిల్లా పరిస్థితి ఏమాత్రం మెరుగుపడలేదని జిల్లాలో ఉన్నటువంటి సాగునీరు తాగునీరు ప్రాజెక్టులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్టుగా అన్నమయ్య ప్రాజెక్ట ఇసుకాసుర్ల ధన దాహానికి కొట్టుకొని పోయి మూడు సంవత్సరాలు అయిపోయినా కూడా ఇంత వరకు దానిపై ఆ ప్రాజెక్టు కొట్టుకపోవడానికి కారకులెవరో వారిపై చర్యలు తీసుకోలేదని అన్నారు. ప్రతిపక్షనేతగాచంద్రబాబునాయుడువరద ప్రాంతాల్లో పర్యటన చేసి కారకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసినా అధికారంలోకి రాగానే మరిచారా అని వారు ప్రశ్నించారు. ఆ ప్రాజెక్టు కమిటీల పేరుతో కాలయాపన చేయడం తప్పితే నిర్మాణం ఎప్పుడు పూర్తి చేస్తారో చెప్పాలని అలాగే గాలేరు నగరి సుజల స్రవంతి మొదలుపెట్టి మూడున్నర దశాబ్దాలు అవుతున్న ఇంతవరకు పూర్తి కాలేదని దానిపైన ఖచ్చితమైనటువంటి ప్రణాళిక రూపొందించాలని ,జిల్లాలో మూతపడ్డ పరిశ్రమలు కర్మాగా రం రైల్వే కోడూరు అప్సా జ్యూస్ ఫ్యాక్టరీ రైల్వే కోడూరు నుండి వెంకటగిరి కి రోడ్డు ఎప్పుడు ప్రారంభిస్తారో కూడా చెప్పాలని అన్నారు.వికలాంగులపింఛన్ల60 శాతం పర్సంటేజ్ సర్టిఫికెట్ ఉండాలని కొంతమందికి పెన్షన్లు తొలగించడంఅన్యాయంజరిగిందని అన్నారు. తర్వాత మళ్లీ ప్రభుత్వం 40% పర్సంటేజ్ ఉన్న సర్టిఫికెట్ కి పెన్షన్ ఇవ్వాలని ఇచ్చిన హామీ 40 శాతం పర్సంటేజీ ఉన్నవారికి మరల హాస్పటల్ చెకప్‌కుపోకుండానేపాతసర్టిఫికెట్లు ద్వారానే వికలాంగపెన్షన్‌అప్పులాగానే యధావిధిగా ఇవ్వాలని అన్నారు.ముఖ్యంగావిద్యార్థులకుఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని అన్నారు. అదే విధంగాఇంటర్‌విద్యార్థులకు సెకండ్ ఇయర్ విద్యార్థులకుబకాయిలువెంటనేవిడుదల చేయాలని అన్నారు.2025 సెప్టెంబర్1న సోమవారం రాజం పేటకుముఖ్యమంత్రివస్తున్నసందర్భంగా ముఖ్య మంత్రి ఇచ్చినహామీలుఅన్నిట్లిమీదభారత కమ్యూ నిస్టుపార్టీ సీపీఐప్రజా సంఘాలవారు నియోజకవ ర్గ ంలోని 5మండలాల నుండి తరలిరాజంపేటకు వచ్చి ధర్నానుజయప్రదంచేయాలని పిలుపునిచ్చారు.

# జిల్లా సమగ్రాభివృద్ధికై రూ.10 వేల కోట్లు కేటాయించాలి

### నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసి వలసలను నివారించాలి – ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్




**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా సమగ్రాభివృద్ధికి 10 వేల కోట్లు కేటాయించాలని,నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసి,వలసలు నివారించాలని,మదనపల్లి జిల్లాగా రాజంపేటలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించాలని,ఆటో డ్రైవర్లకు ఈయస్ఐతో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని,ఫ్రీ బస్ పథకంతో ఉపాధి కోల్పోతున్న ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం స్థానిక సంతగేటులోని ఏఐటీయూసీ కార్యాలయంలో ఏఐటీయూసీ నాయకుల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ జిల్లా ఏర్పడి మూడు సంవత్సరాలు దాటినా నేటికీ జిల్లాలో ఒక్క పరిశ్రమ కూడా ఏర్పాటు చేయలేదని ఆరోపించారు.సెప్టెంబర్ 1న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజంపేట వస్తున్న సందర్భంగా జిల్లాలో నూతన పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి,వలసలు నివారించడానికి కృషి చేయాలని కోరారు. మూతపడిన పరిశ్రమల స్థానంలో ప్రయత్నాయ పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి కూటమి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు.అన్నమయ్య జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రత్యేక నిధులు రూ.10 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఎన్నికల సందర్భంగా మదనపల్లి జిల్లా ఏర్పాటు చేస్తామన్న హామీ మేరకు మదనపల్లి జిల్లాగా ప్రకటించాలని కోరారు.ఆటో,హమాలీ వర్కర్స్ కు ఈయస్ఐతో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని,ఫ్రీ బస్ పథకంతో ఉపాధి కోల్పోతున్న ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని,జీవో నెంబర్ 21,31 రద్దు చేయాలని,ఆటో డ్రైవర్లకు వాహనమిత్ర పథకం అమలు చేయాలని,ఎఫ్ సి సేవలు మదనపల్లి ఆర్టీవో కార్యాలయాలలోనే కొనసాగించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేయాలని కోరారు.మదనపల్లి మున్సిపాలిటీతో పాటు ఇతర మున్సిపాలిటీలో జనాభాకు అనుగుణంగా పారిశుద్ధ్య కార్మికుల సంఖ్యను పెంచాలని,పనిభారం తగ్గించాలని కాంట్రాక్టు,ఔట్ సోర్సింగ్ వర్కర్స్ ను రెగ్యులరైజ్ చేసి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు.తెగిపోయిన అన్నమయ్య ప్రాజెక్టు పునఃనిర్మించాలని హంద్రీ-నీవా జలాలు ద్వారా చెరువులు నింపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి ముబారక్,ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల,సీపీఐ మదనపల్లి పట్టణ కార్యదర్శి మాధవ్,ఏఐటీయూసీ జిల్లా సమితి సభ్యులు దేవా,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి చలపతి నాయుడు,రాధా,భాస్కర్,ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు మస్తాన్,కరీముల్లా,రమణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పది సంవత్సరముల కల సాకారం ఆనందాన్ని వ్యక్తపరిచిన స్థానికులు: వ్యవసాయ కార్మిక సంఘం

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలంలో ఎర్రగుంట కోట లోని ప్రజలు విద్యార్థులు బస్సు సౌకర్యం కోసం పది సంవత్సరముల నుండి కలలు గనిన ఎర్రగుంటకోట గ్రామ ప్రజలు శనివారం కలలు నెరవేరిందని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎర్రగుంట కోట ప్రజలు కలలు గనిన కలలను బస్సు గ్రామం నుండి బయలుదేరేటప్పుడు అంగరంగ వైభవంగా పండుగ జరుపుకోవడం జరిగిందని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య,వ్యవసాయ కార్మిక సంఘం రైల్వే కోడూరు నియోజకవర్గ ఎర్రగుంట కోటకు చెందిన కార్మిక సంఘం కార్యదర్శి ఎం జయరాం,టిడిపి నాయకులు కమతం నాగరాజు ఓబులవారిపల్లి సిపిఐ పార్టీ మండల కార్యదర్శి చింతలపూరి




నాగమ్మ వ్యవసాయ కార్మిక సంఘం ఓబులవారిపల్లె మండల కార్యదర్శి కటారి గోపాల్. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సుకుమార్ వర్మ రాజు కటారి ఓం శ్రీధర్ గ్రామ ప్రజలు అన్నారు.ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ జయరామయ్య టిడిపి నాయకులు కమతం నాగరాజులు మాట్లాడుతూ ఓబులవారిపల్లె మండలంలో ఎర్రగుంట కోట అంటే మండలంలోకి అతి పెద్ద మేజర్ గ్రామ పంచాయతీ కాబట్టి కొన్ని సంవత్సరాల క్రితం ఈ పంచాయతీకి బస్సు సౌకర్యం ఉన్నది, దాదాపు 10 సంవత్సరాలు నుండి ఈ మేజర్ పంచాయితీ ఇక్కడి నుండి కోట నుండి కంద్రిక అద్దెపల్లి వెంగమ రాజుపోడు చలం పాలెం నారాయణరాజుపోడు రామాయపాలెం అనంత రాజుపేటతదితర గ్రామాలు ఉన్నాయి. వారందరూ కూడా బస్ కోసం పది సంవత్సరముల నుండి ఎదురుచూపులను ఆగస్టు శనివారంతో తీరిందని గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తపరిచారని భారత కమ్యూనిస్టుపార్టీసిపిఐ, వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు ఆధ్వర్యంలో ప్రజలు కలలు ఇప్పటికీ నెరవేరి నాయిని అన్నారు. ఈ బస్సు సౌకర్యానికి కూడా సహకరించిన రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి ముక్కా రూపనంద రెడ్డికి, జనసేన పార్టీ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ కి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం తరపున ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నారు.

# హంద్రీ - నీవా నీటితో చెరువులను నింపి సస్యశ్యామలం చేయాలి

– జలహారతి ఇచ్చినంత మాత్రాన ఒరిగేదేమీ లేదు – వైఎస్సార్సీపీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ స్పష్టం





**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** శ్రీశైలం నుండి కుప్పం వరకు నీరు ఇచ్చామని గొప్పలు చెప్పుకుంటూ జలహారతులు ఇవ్వడం కాదు,ఎన్ని చెరువులకు నీరందించారో చెప్పాలని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ డిమాండ్ చేశారు.శనివారం పొన్నిటీ పాళ్యం పంచాయతీ, చిప్పిలిలో మాజీ సైనికుడు, వైసీపీ నాయకుడు మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో బాబు ష్యూరిటి – మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నిస్సార్ అహ్మదుతోపాటు వైకాపా మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్ రెడ్డి,ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల మల్లికార్జున,కౌన్సిలర్ ఈశ్వర్ నాయక్,అనంత మునిశేఖర్,వైస్ ఎంపిపి డిష్ రమణ,జగన్నాథ రెడ్డి,శశి కుమార్,రఘునాథ్ రెడ్డి, గోపినాథ్ రెడ్డి,రెడ్డివారి భానుప్రకాష్ రెడ్డి, కొత్తపల్లె మహేష్,చరణ్,శారదా రెడ్డి,వినుతా భాయిలు హాజరయ్యారు.ఈ సందర్భంగా నిస్సార్ అహ్మద్ మాట్లాడుతూ సాగు,తాగునీటి అవసరాల కోసం చేపట్టినహంద్రీ–నీవాకాలువ నిర్మాణా నికి ఆద్యుడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అన్నారు.హంద్రీ–నీవా జలాలు కుప్పం వరకు వెళు న్నాయని సంబరాలు తప్ప రైతు లకు,ప్రజలకు ఒరి గిందిఏమిలేదనివిమర్శలుగుప్పించారు. ముఖ్యంగా మదనపల్లె నియోజక వర్గంలో చెరువులకు నీరు అందించిన దాఖలు లేవని ఆరోపించారు.చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణంపూర్తిచేసి నీరు నిలువ ఉంచితే మదనపల్లె పట్టణ ప్రజల దాహార్తిని తీర్చడమే కాకుండా చుట్టూ ఉన్న రైతుల బోర్లులో నీరు సమృద్ధిగా వుంటుందని,తద్వారా పంటలు పండు తాయని వివరించారు.మదనపల్లె నియోజ కవర్గంలో ప్రదా నంగా బాహుదా ప్రాజెక్టు,సిటిఎం పెద్ద చెరువు, చిప్పిలి,గుట్టకిందపల్లి సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులకు నీరు అందించాలని డిమాండ్ చేశారు.పేరుకు మాత్రమే హంద్రీ–నీవా కాలువ ద్వారా నీరు వస్తోందని చెప్పడం తప్ప ప్రజానీకా నికి ఏమాత్రం ఉపయోగపడటం లేదన్నారు. తక్షణం చెరువులకు నీరు అనుసంధానం చేయా లని డిమాండ్ చేశారు. హంద్రీ–నీవా కాలువ నీటి సామర్థ్యం పెంచి ప్రాజెక్టులు,చెరువులకు నీరు అం దించినప్పుడేప్రయోజనంచేకూరుతుంద న్నారు. ఇందులో భాగంగా చంద్రబాబునాయుడు సిఎం అయినతరువాతప్రజలనుఏవిధంగామోసం చేస్తు న్నారోఇంటింటికివెళ్లిప్రజలకు వివరించారు. కార్య క్రమంలోపెద్దఎత్తునవైసీపీశ్రేణులు పాల్గొన్నారు

# బాల్యవివాహాలు చట్ట రిత్యా నేరం

మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు



**సిద్ధవటం మేజర్ న్యూస్ :** బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ఎస్టీ కాలనీ వాసులకు అవగాహన కార్యక్రమం నిర్వహించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు అందించారు మండల కేంద్రమైన సిద్ధవటం లోని చెంచులక్ష్మి ఎస్టీ కాలనీలో శనివారం మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది రామదాసు మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం నేరమని ఆడవారికి 18 సం, మగ వారికి 21 సం, పూర్తి అయ్యాక వివాహాలు చేయాలని వివాహ వయసు కాకముందే బాల్య వివాహాలు చేపడితే పిసిఎంఎ చట్టం 2006 ప్రకారం 2 సం, జైలు శిక్ష మరియు జరిమానా విధిస్తారని ఎవరైనా చట్ట విరుద్ధంగా బాల్యవివాహాలు చేపడితే,1098 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి తెలపాలని అన్నారు ఎవరికైనా ఎస్టీ కాలనీ వాసులకు బర్త్, మరియు మ్యారేజ్ సర్టిఫికెట్ల కోసం నోటరీ ఉచితంగా చేస్తామని తెలిపారు ప్రతి గ్రామంలో బాల్య వివాహాలు పైన అవగాహన కల్పిస్తూ ఉన్నామని ఎవరైనా స్కూలుకు వెళ్లకుండా పిల్లలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే వారికి మంచిప్రవర్తన కల్పించి స్కూలుకు పంపుతామని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు, శ్రీనివాసులు, శివ యానాది కాలనీవాసులు పాల్గొన్నారు

# సెప్టెంబర్ 5న మదనపల్లెలో సితార షాపింగ్ మాల్ ప్రారంభం

హాజరవుతున్న ప్రముఖ సినీతార అనసూయ భరద్వాజ్ – విశాలమైన భవనంలో అతిపెద్ద వస్త్ర,వస్తువైభవం




**మదనపల్లె,మేజర్న్యూస్ :** త్వరలో జిల్లా కేంద్రం గా మారనున్న మదనపల్లి పట్టణంలో పలు పరిశ్రమలు,షాపింగ్ మాల్స్,వస్త్ర దుకాణాలు, బంగారు షాపులు ప్రారంభమవు తున్నాయి. ఇందులో భాగంగా సెప్టెంబర్ 5న మదనపల్లి పట్టణం,అవెన్యూ రోడ్డు,జడ్జి బంగ్లా సమీపంలోని విశాలమైన భవనంలో సితార ఫ్యామిలీ షాపింగ్ మాల్ ప్రారంభానికి సిద్ధమవుతుంది.ఈ ప్రారం భోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ సినీతార,యాంకర్ అనసూయ భరద్వాజ్ హాజరు కానున్నారు.ఈమె చేతుల మీదుగా సితార షాపింగ్ మాల్ ప్రారంభోత్సవం కానుంది.ఇందుకు సంబం ధించి షాపింగ్ మాల్ యజ మానులు కొత్తపల్లి ఆనంద్,సాయి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి.సెప్టెంబర్ 5న అంగరంగ వైభవంగా ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని చేసేలా విస్తృత ప్రచారం చేస్తున్నారు.కొనుగోలుదారులకు అనుకూలంగా,సౌకర్యంగా సితార షాపింగ్ మాల్ అందుబాటులోకి రానుంది.ఇప్పటికే మదన పల్లి పట్టణం,పరిసర ప్రాంతాల్లో వాహనాలు,ఆటోలో వచ్చేనెల 5న ప్రారంభమయ్యే షాపింగ్ మాల్ గురించి విశేషమైన ప్రచారం నిర్వహిస్తున్నారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సినీనటి అనసూయ వస్తుండడంతో భారీగా ప్రజలు తరలివచ్చే అవకాశంఉంది.ఎలాంటిఅవాంఛనీయ సంఘట నలు జరుగకుండా మాల్ యజమానులు పోలీసుల అనుమతి తీసుకున్నారు.విలువైన వస్త్రాలు, బంగారు,ఇతర గృహోపకర వస్తువులు,ఫ్యాషన్ డిజైన్స్ కొనుగోలు చేసేందుకు గతంలో హైద రాబాద్,బెంగళూరు,చెన్నై పట్టణాలకు మదనపల్లి ప్రాంత ప్రజలు వెళ్లేవారు.ఇక నుండి మదనపల్లి పట్టణంలోనే వినియోగదారులకు కావాల్సిన అన్ని అందుబాటులోకి తెచ్చేలా వ్యాపారస్తులు ముం దుకు వస్తున్నారు.సితార షాపింగ్ మాల్ ను ఆదరించాలని యజమానులు కోరుతున్నారు.

# బీసీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన గంతల చెన్నకృష్ణను ఘనంగా సత్కరించిన జనసేన నేతలు



**సుండుపల్లి మేజర్న్యూస్ :** అన్నమయ్య జిల్లా టి. సుండుపల్లి మండల కేంద్రంలో ఇటీవల మండల కురబసంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా గంతల చెన్నకృష్ణ కు రాజంపేట అసెంబ్లీ పార్లమెంట్ నియో జకవర్గం జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాస్ జనసేన శ్రేణులతో కలిసి ఘనంగా సన్మానించి హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవనియులైన ఉపముఖ్యమంత్రి వర్యులు జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ అనునిత్యం బడుగు బలహీన వర్గాల వారికి ముఖ్యంగా బీసీలు రాజకీయంగా ఉన్నతస్థాయికి ఎదగాలని అదేవిధంగా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కేవలం బీసీలను ఓట్లు వరకే పరిమితం చెయ్యకుండా ఎన్డీయే కూటమి ప్రభుత్వం ద్వారా వారి సంక్షేమ అభ్యున్నతికి కృషి చేస్తున్నారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కడపజిల్లా జనసేన మాజీ సోషల్ జస్టిస్ సభ్యులు షేక్ సలీమ్, నవీద్, కిరణ్, రామంజులు, సిధార్థ, సాజిద్, అజాస్ తదితరులు పాల్గొన్నారు.

# షెడ్యూల్ తెగలలో బాల్య వివాహాలను అరికట్టండి



**పీలేరు మేజర్ న్యూస్ :** పీలేరు మండలం లోని మరిమాకులతాండగ్రామంలో శనివారం షెడ్యూల్ తెగల వారితో, వైవాహిక వయస్సు రాకుండానే, బాల్య వివాహాలు చేసుకుంటున్నారని, ఎవరు కూడా చదువుకునే వయస్సులో పెళ్లిళ్లు చేసు కోవద్దని, పూర్తిగా శారీరక ఎదుగుదల కానిదే పెండ్లి చేసుకోవడం వల్ల పుట్టబోయే పిల్లలు మానసిక ఎదుగుదల లేకుండా, పూర్తిగా అనారోగ్యంతో ఉంటారని వారి కుటుంబంలో వైవాహిక జీవితములో అన్యోన్యత ఉండదని, సంసారం బాధలను తట్టుకునే శక్తి వారి ఉండదని 18 సంవత్సరాల లోపు పెళ్లి చేయడం చట్టరీత్యా నేరమని, చదువుకునే వయసులో చదువుకోవాలని, భవిష్యత్తు మంచి ప్రయోజకులుగా ఉండాలని, అంగీకారంతో పెళ్లి చేసుకోవాలని, తెలిసి తెలియని వయసులో ప్రేమలో పెళ్లిళ్లని, యువతి యువకులు తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకూ డదని తెలియజేశారు. బాల్య వివాహాలను గ్రామాలలో తెలిసి తెలియని వాళ్ళు చాలామంది ఉన్నారని, వాళ్లకి ఈ వివాహాల గురించి తెలియని వారు చాలామంది ఉన్నారని, శ్రీ శిశు సంక్షేమ శాఖ వారు, వైద్య శాఖ వారు మరియు గిరిజన సంక్షేమశాఖవారుప్రజలలోఅవగాహన కార్యక్రమా లు తరచూ నిర్వహించాలని అప్పుడే గ్రామాలలో బాల్య వివాహాలు అరికట్టవచ్చని తెలియజేశారు. ప్రభుత్వం ద్వారా అనేక కార్యక్రమాలు పిల్లలకి చేయూతనందిస్తున్నారని వాటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, అటు తల్లిదండ్రులకి మరియు గురువులకు మన దేశం గర్వించేదగ్గ విధంగా ఎదగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ మెజిస్ట్రేట్ జడ్జి ఆర్ మురళి, రెవెన్యూ డిపార్ట్మెంట్ డిప్యూటీ తాసిల్దార్, తలుపుల పిహెచ్సి డాక్టర్ ఎం చంద్రశేఖర్ నాయక్, ఎంఈఓ పద్మావతి, ఎంపీడీవో, శ్రీనివాసు, ఏపీఎస్ఆర్టీసీ బాబు నాయక్, న్యాయవాది సౌకతలి, సిడిపిఓ రాజమ్మ, పోస్టల్ డిపార్ట్మెంట్ వారు జనార్ధన, పీలేరు అర్బన్ ఎస్ఐ, అంగన్వాడి వర్కర్స్, అంగన్వాడి సూపర్వైజర్, తలుపుల నర్సులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలకు మెడికల్ క్యాంపు మరియు అంగన్వాడి ద్వారా అందుతున్న సేవలను వివరించడం జరిగింది.

# అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా శిక్షణ కార్యక్రమం

**సుండుపల్లె మేజర్న్యూస్ :** సుండుపల్లి మండలం ఎంపీడీవో ఆఫీస్ నందు అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీడీవో సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఉల్లాస్– వయోజనులకు విద్య నేర్పించి అక్షరాశులుగా మార్చే కార్యక్రమంలో భాగంగా వాలంటీరి ల కు,టీచర్లకు ఫండ్ మెంటల్ లీటరసీ, లీగల్ లీటరసీ, ఫైనాన్షియల్ లిటరసి పైన మొత్తం 125 మంది స్వచ్ఛంద ఉపాధ్యాయులకు అక్షర కేంద్రాలను నిర్వహించడంపై శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ టు రవీంద్ర నాయక్, ఉపాధి హామీ ఏపీఎం మాలిక్ భాష, టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.



# కబ్జాదారుల కాపలాదారును శిక్షించాలి

### జిల్లా కలెక్టరుపై లాయర్ బ్రదర్స్ మండిపాటు



**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** తాళ్లపాక చెరువు భూముల్లో యాభై నుంచి వంద ఎకరాల విస్తీర్ణాన్ని చెరబట్టి చెరువు స్వరూప స్వభావాలను నాశనం చేసిన అన్నమాచార్య ఎడ్యుకేషనల్ ట్రస్టుకు కాపలాదారుగా వ్యవహరిస్తున్న అన్నమయ్య జిల్లా కలెక్టరు చామకూరి శ్రీధర్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని న్యాయవాదులైన అన్నదమ్ములు కానాల విజయభాస్కరరెడ్డి, కానాల ఖగేశ్వర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా వారు కలెక్టరు వ్యవహార శైలిని దుయ్యబట్టారు. దాదాపు ఏడాది నుంచి అన్నమాచార్య కాలేజీ వాళ్ల అవినీతి అక్రమాలు నిత్యం చర్చనీయాంశం అవుతూనే ఉన్నా కలెక్టరు ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. వైఖోమ్ నదియా సబ్ కలెక్టరుగా ఉన్నప్పుడు కొందరు విద్యార్థి సంఘాల నాయకులు, జర్నలిస్టుల కోరిక మేరకు ఆమెను కలిసి సమస్యను వివరిస్తూ స్వయంగా మేము కూడా అన్నమాచార్య యాజమాన్యం అక్రమాలపై ఫిర్యాదు చేశామన్నారు. సానుకూలంగా స్పందించిన ఆమె ఇంత వివరంగా ఇప్పటివరకూ ఎవరూ ఫిర్యాదు చేయలేదని, చట్టపరమైన చర్యలు తప్పకుండా తీసుకుంటానని హామీ ఇచ్చినప్పటికీ తర్వాత పోలీసులపై ఒత్తిడి తెచ్చి మరీ తమపై తప్పుడు కేసు కట్టించారన్నారు. తదుపరి పరిణామాలు చూస్తే కలెక్టరు, ఆ కళాశాల యాజమాన్యం కలిసి తీవ్రమైన ఒత్తిడి తేవడం వల్లే ఆమె అలా చేసి ఉంటారని అనిపించిందన్నారు.చెరువులో రోడ్డు తొలగింపు విషయమై తహసీల్దారును,కలెక్టరును ప్రత్యర్థులుగా చూపిస్తూ ఆ కాలేజీ యాజమాన్యం హైకోర్టులో కేసు వేసినప్పటికీ అదే సమయంలో వాళ్ల కాలేజీలోనే వీళ్లు రెవెన్యూ సిబ్బందికి శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారని, ఇది ఎంత సిగ్గుమాలిన చర్యో వాళ్లకు తెలీదా అని ప్రశ్నించారు. ఒక ఐఏఎస్ అధికారిగా ఉంటూ తనపై హైకోర్టులో కేసు పెట్టించుకుని మరీ వాళ్లకు కొమ్ము కాస్తున్నాడంటే అతను ఐఏఎస్ హోదాకు అనర్హుడన్నారు. ఈ వ్యవహారంలో ఎన్ని కోట్ల రూపాయలు చేతులు మారాయో తేల్చేందుకు ప్రభుత్వం విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.అత్యంత పేదరికం నుంచి ఐఏఎస్ ఆఫీసరుగా వచ్చిన ఒక వ్యక్తి ఎంతో సంతృప్తిగా డ్యూటీ చేయాల్సిందిపోయి అక్రమార్కులకు ఇంతగా సలాం కొట్టడం అంటే అక్రమార్జనపై ఆయనకు అమితమైన ఆసక్తి ఉన్నట్టేనని, ఇది సమాజ అభివృద్ధికి అత్యంత హానికరమనివిచారంవ్యక్తం చేశారు. టీఎన్ఎస్ఎఫ్ నాయకులు అన్నమాచార్య కాలేజీ నిర్వాహకుల కబ్జాలపై కలెక్టరుకు ఇచ్చిన ఫిర్యాదును బలోపేతం చేసేందుకు వారి కోరిక మేరకు మేము సబ్ కలెక్టరుకు ఫిర్యాదు చేసి వస్తే దౌర్జన్యం చేశారని, దాడిచేయడానికిప్రయత్నించారని న్యాయవాదులైన తమపై కేసు కట్టినప్పుడు కూడా తాము మీడియాకు ఎక్కలేదన్నారు. కానీ ఈరోజు కూడా "నేటి దినపత్రిక సూర్య"లో "తాళ్లపాక చెరువు తొట్టె కబ్జా" అనే వార్త చూసి స్పందించకుండా ఉండలేకపోయామని పేర్కొన్నారు. ఏదైనా ఒక స్థలం ఒక్కసారి వాటర్ బాడీగా గుర్తించబడితే అది ఎప్పటికీ వాటర్ బాడీగానే ఉండాలని సుప్రీంకోర్టు తీర్పు కూడా ఉందన్నారు. కానీ ఇక్కడ చెరువు భూములు అన్నమాచార్య ఎడ్యుకేషనల్ ట్రస్టు భూములుగా చూపిస్తున్నాయని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం భూకబ్జాలపై ఉక్కుపాదం మోపాలనే ఉద్దేశ్యంతో "ల్యాండ్ గ్రాబింగ్ యాక్టు"ను బలోపేతం చేస్తుంటే అన్నమయ్య జిల్లా కలెక్టర్ మాత్రం తన హోదాను తాకట్టు పెట్టి మరీ కబ్జాదారుల కొమ్ముకాయడాన్ని వారు ఆ ప్రకటనలో తప్పుబట్టారు. శృతి మించి తప్పులు చేయడం, స్థాయి మరచి సపోర్టు చేయడం తమ దృష్టిలో ఉపేక్షించకూడని నేరాలన్నారు. ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ ఎస్టేట్ సృష్టించడం, చెరువులో కాలేజీలు కట్టడం, చెరువులో అడ్డంగా నాలుగు వరుసల సిమెంట్ రోడ్డు వేసుకోవడం, అది పంచాయతీ వాళ్లు వేశారని హైకోర్టుకు చెప్పడం, ప్రభుత్వాన్ని కొనేశామని, తమపై చర్యలు తీసుకోరని ప్రచారం చేసుకోవడం అన్నమాచార్య వాళ్లు శృతి మించి చేసిన తప్పులన్నారు. పీఎంఓ నుంచి సీఎంఓకు, సీఎంఓ నుంచి పీజీఆర్ఎస్ కు అందిన తమ ఫిర్యాదుకు అడ్డగోలుగా తప్పుడు రిపోర్టు పంపడం కలెక్టరు స్థాయి మరచి చేసిన తప్పిదమన్నారు. అలాగే హైకోర్టులో ఆయనపై కేసు వేసిన కాలేజీలోనే అదే సమయంలో రెవెన్యూ సిబ్బందికి చట్టాలపైఅవగాహనకార్యక్రమం ఏర్పా టు చేయడం, అధికారపార్టీ అనుబంధ విద్యార్థి సంఘం నాయకులుఇచ్చినఫిర్యాదును తొక్కిపెట్టేందుకు తమపై తప్పుడు కేసు పెట్టించడం, ఏడాది పొడవునాఆధారాలతోసహా వస్తున్న పరిశోధనాత్మక కథనాలపై స్పందించకపోవడం కూడా కలెక్టర్ స్థాయి మరిచి నడుచుకుంటున్నాడని చెప్పడానికి మరికొన్ని ఉదాహరణలని పేర్కొన్నారు.

# ఏపీసీసీ చీఫ్ వై.ఎస్.షర్మిలని కలిసిన కిసాన్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిలని ఏపీ కిసాన్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.చైర్మన్ కామన ప్రభాకరరావు,నేషనల్ కో–ఆర్డినేటర్ నీలం రమేష్,రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ వైస్ చైర్మన్ (ఆర్గనైజషన్) సింగం రామకృష్ణారెడ్డి,రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ వైస్ చైర్మన్లు రేపాల మోహనరావు,కాకర్ల హరిబాబు,దేవరపల్లి సుబ్బారెడ్డి,రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ కో–ఆర్డినేటర్ లీగల్ ఎం.వేదాద్రి,కృష్ణాజిల్లా కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ ఆది రామ్మోహనరావు,గుంటూరు జిల్లా చైర్మన్ కె.సీతారామయ్య,బాపట్ల జిల్లా చైర్మన్ పి.సంపత్ కుమార్,వెస్ట్ గోదావరి జిల్లా చైర్మన్ బోనం రవి కుమార్,చిత్తూరు జిల్లా చైర్మన్ బండ్ల సుబ్బరాయులు గౌడ్ తదితరులు కలసి తమ నియామకం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ కామన ప్రభాకర రావు మాట్లాడుతు త్వరలోనే రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరుగుతుందని,ఆ సమావేశం నకు ముఖ్య అతిథిగాహాజరుకావలసిందిగా పీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్‌షర్మిలని ఆహ్వానించడానికి తాము అందరం కలసినట్లు తెలిపారు. సమావేశానికి తప్పకుండా హాజరవుతానని హామీ ఇచ్చారన్నారు.కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తీసుకురావడానికి కలసి కట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

# వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా భక్తులకు అన్నదానం

### – హాజరైన కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్** : ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది వినాయకుడి ఉత్సవాల్లో పాల్గొని,ఆయన ఆశీస్సులు అందుకుందామని కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి ప్రజలకు పిలుపునిచ్చారు.శనివారం మండలంలోని కురవంక పంచాయతీకి చెందిన చుక్కమ్మ,ప్రజల ఆహ్వానం మేరకు వినాయక చవితి ఉత్సవాలకు కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి హాజరయ్యారు.ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి ఘనస్వాగతం పలికారు.బాణాసంచ పేల్చి,బళ్లారి డ్రమ్స్ తో ఆయనపై ఉన్న అభిమానం చాటుకున్నారు.అనంతరం వినాయకుని విగ్రహం వద్ద పూజలు నిర్వహించి,తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.సర్పంచ్ చలపతి చేతుల మీదుగా భక్తులకు అన్నదానం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ చలపతి మాట్లాడుతూ మన భారతదేశంలో వినాయక చవితి పండుగకు ప్రజలు అధిక ప్రాధాన్యతనిస్తారన్నారు.ఉల్లాసంగా ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొని వినాయకునిపై ఉన్న భక్తిని చాటుకుంటారని ఆయన అన్నారు. ప్రతి ఏడాది తమ పంచాయతీ నందు నిర్వహించే వినాయక చవితి ఉత్సవాలలో పాల్గొనడం చాలా సంతోషంగాఉందన్నారు.ప్రజలతో కలిసి సంబరాల్లో తాను పాల్గొంటారని తెలిపారు. ప్రజలకు ఎల్లవేళలా వినాయక ఆశీస్సులు ఉండాలని నా ఆకాంక్ష అని తెలియజేశారు. ఈకార్యక్రమంలోఆయనతోపాటుబివైఎస్నాయకులు పునీత్,చిప్పిలి హరి,వినయ్,ఉపసర్పంచ్ నాగరాజు,శ్రీనివాసులు, సాయి,మాబు,పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన చమర్తి



**రాజంపేట, మేజర్‌న్యూస్** : రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సెప్టెంబర్ 1వ తేదీన రాజంపేటలో పర్యటిస్తున్న సందర్భంగా ఏర్పాట్లను రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు పరిశీలించారు. ముందుగా ప్రజా వేదిక మరియు కార్యకర్తల సభ ప్రాంగణాన్ని పరిశీలించి పలు సూచనలు సలహాలు అందించారు.సెప్టెంబర్ 1వ తేదీ పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి రాజంపేటకు విచ్చేయుచున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రథసారథి నారా చంద్రబాబునాయుడు రాజంపేట పర్యటన ప్రజా వేదిక మరియు కార్యకర్తలు సభా ప్రాంగణాన్ని శనివారం రాజంపేట నియోజకవర్గం బోయినపల్లి లో కార్యకర్తలు సభా ప్రాంగణం మరియు ఎంజీపురం ప్రజా వేదిక సభా ప్రాంగణాన్ని రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# తెలుగు భాషా దినోత్సవం వేడుకలు



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలోని స్థానిక ఆదర్శ పాఠశాలలో శనివారం తెలుగు భాషా దినోత్సవాన్ని ప్రిన్సిపల్ కవిత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్భంగా పిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కవిత మాట్లాడుతూ తెలుగు లేనిదే మన జీవితంలో వెలుగు నిండదన్నారు.పాఠశాలలో తెలుగుదనం ఒట్టిపడేలా విద్యార్థులు సంప్రదాయ దుస్తులతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు పాటలు,ఆటలు పోటీలు మరియు విద్యార్థులు సాంప్రదాయ దుస్తులలో నాటకాలు, నుత్యాలతో పాఠశాల ప్రాంగణం దద్దరిల్లింది,ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటనకు భారీ బందోబస్తు



**రాజంపేట మేజర్‌న్యూస్ :** సెప్టెంబర్ 1వ తేదీన రాజంపేటకు సీఎం చంద్రబాబు బాబు నాయుడు రానున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ విద్యా సాగర్ నాయుడు శనివారం ఆర్అండ్‌బి బంగ్లాలో మీడియా సమావేశం నిర్వహించారు.సీఎం పర్యటన కు 600 మంది పోలీసు సిబ్బంది తో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశాం.ఎటువంటి అవాంచానియ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలో భాగంగా నేర చరిత్ర కలిగిన వ్యక్తుల పై నిఘా ఉంచాము అని ఆయన తెలిపారు.